## పోలేపల్లి గౌరిదేవిని దర్శించుకొన్న తహశీల్దార్ వాణిశ్రీ

బ్రహ్మసముద్రం నవంబర్ 30 ప్రభాతవార్త,


గౌరిదేవిని దర్శించుకొంటున్న దృశ్యం

మండలంలోని పోలేపల్లిగ్రామం లో మూడు రోజులుగా గౌరిదేవి జాతర కన్నులపండుగగా నిర్వహిస్తున్న గ్రామస్తులు గౌరిదేవికి ప్రతేక పూజలు అనంతరం బక్తాదులకు అన్నప్రసాదాలు భక్తులకు అలయ పెద్దలు సమకూర్చారు. గౌరిదేవి జాతరను తిలకించేందుకు అనేక గ్రామాల ప్రజలు వచ్చి గౌరిదేవిని దర్శించుకొన్నారు గౌరిదేవిని మండల తహశీల్దార్ వాణిశ్రీ దౌవిని దర్శించుకొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

కుందుర్పి, నవంబర్ 30 ప్రభాతవార్త


కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

మండలంలోని మలయనూరు పంచాయితీ పరిధిలోని కొల్లారహట్టి (గొల్లలదొడ్డి) గ్రామంలో బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యరకమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. గ్రామాల్లో సంపదను సృష్టించి ప్రజలకు పంచాలంటే అది చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని అందుకోసమే మనం అందరం సమిష్టి కృషితో టిడిపి విజయానికి కృషి చేస్తూ, రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుందుర్పి అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం నుంచి నిత్యాన్నదానం

కుందుర్పి, నవంబర్ 30 ప్రభాతవార్త

కుందుర్పి అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం నిత్య అన్నదానం జరుగును. ఈ సందర్భంగా అన్నదాన ప్రభువు పి.హర్షిత్ సన్/ఆఫ్ నాగేంద్ర హర్షిత్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి రోజు కుందుర్పి అయ్యప్ప స్వామి దేవాలీయంలో నిత్య అన్నదానం జరుగుతుంది. కావున ప్రతి అయ్యప్పస్వామి అయ్యప్పస్వామి భక్తాదులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుకుటున్నానన్నారు. అన్నదాన కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు కలగాలని ఆ అయ్యప్ప స్వామి కృప ఎల్లవేళలా కుటుంబానికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వారు తెలిపారు.

## భావితరాలు బాగుపడాలంటే.. బాబు అధికారంలోకి రావాలి

కుందుర్పి, నవంబర్ 30 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపిఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు సూచనల మేరకు, కుందుర్పి మండలం, క్లస్టర్-09 పరిధిలోని, బూత్ నెంబర్ 164, 165 తెనగల్లు అండ్ బూత్ నెంబర్ 204, జంబులగుంపల గ్రామాల్లో గురువారం, శుక్రవారం, బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలను చేపట్టారు. స్థానిక ప్రజల ఇండ్ల వద్దకు వెళ్లి.. టిడిపి ప్రత్యేకంగా ముద్రించిన షూరిటీ బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి-జనసేన పార్టీలు రూపొందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెనగల్లు గ్రామ టిడిపి నాయకులు బి.ఎల్ఎ వెంకటేష్, ఫయాజ్, ధనుంజయ, సుధాకర్, జంబుగుంపల గ్రామ స్థానిక టిడిపి కార్యదర్శి ఎం.దురుగేష్, కుందుర్పి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెట్టి హనుమంతరాయుడు, బిఎల్ఏ విజయ్ కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో ప్రతిఇంటికి సంక్షేమ పథకాలు

### - ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి

బ్రహ్మసముద్రం నవంబర్ 30 ప్రభాతవార్త,


ప్రచారం చేస్తున్న దృశ్యం

మండలంలోని ఎరడికెర సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ అంజినమ్మ అధ్యక్షతన సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించిన అనంతరం ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత మనజగనన్నకే దక్కుతుందని అన్నారు. వాలెంటీర్లను నియమించి వారిద్వారా ప్రజలకు సేవలు అందించిందని అన్నారు. అంద్రాకు జగన్ ఎందుకు సీయం కావాలి అంటే ఇచ్చిన హామీలను నెరవేర్చిన జగన్ రాబోఏ తరాలకు వారదిగా నిలిచి ప్రజలకు మరింతసేవలు అందించాలంటే మళ్ళీ జగన్‌ను గెలిపించుకోవాలని ప్రజలకు వివరించారు. అనంతరం కన్వినర్ బసవరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలంటే నాయకులు, జన్మభూమి కమిటీని కలవవలసిందని వైసీపి ప్రభుత్వం అర్హులైతే వాలెంటీరు, సచివాలయ సిబ్బంది అర్హులైన వారిని గుర్తించి సంక్షేమ ఫలాలు అందిస్తారని అన్నారు అనంతరం ఇంటి దగ్గరకువెళ్ళి ప్రజలకు అందిన సంక్షేమఫలాల బుక్‌లెట్‌లను ప్రజలకు అందించి వైసీపి ప్రభుత్వం మన జగనన్న చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు, పంఛాయితీ కార్యదర్శి మురళి, ప్రేమలత, నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గోన్నారు.

## రోడ్డు దుస్థితి షరా మామూలే...

### పెద్ద పెద్ద బండ రాళ్లు లారీ కూరుకుపోయింది...

కణేకల్లు, నవంబర్ 30 ప్రభాతవార్త:

పట్టణంలోని రామ్‌నగర్ ఏరియా ఇంద్రమ్మ కాలనీ వద్ద శ్రీరామ్‌రెడ్డి వాటర్ లీకేజ్‌తో ప్రయాణికులు ఇబ్బంది పడుతూ ఉంటే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకుపోయారు. నూతన పైపులేయించారు. ఏదో వాటర్ లీకేజ్ బంద్ అయిపోయిందని అనుకునే లోపు అధిక బరువైన బండరాలు లారీ వచ్చి ఒక్కడ దిగబడడం జరిగింది. మన అదృష్టం కొద్ది ఎదో అక్కడే దిగబడి మన అదృష్టం బాగుంది. లేకపోతే వేదావతి నదిలో నది నీరు పోవడానికి పైపులు వేసి మట్టిన్న రోడ్డు వేశారు. ఆ పైపులు కూడా పగలిపోయి రాకపోకలకు దారిలేక ఎంతో మంది ఇబ్బంది పడేవారని రాయదుర్గం-కణేకల్లు కి రాకపోకలు కూడా బంద్ అయ్యేవని సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సర్మస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బండరాయిలతో వెళుతున్న వంటి వాహనానికి ఈ రోడ్లో రాకుండా వేరే రోడట్లు పంపించాలని చెప్పేసి సిపిఐ పార్టీగా కోరుతున్నారు. భారీ వాహనాలు పెద్ద పెద్ద బండ రాళ్లు ఆడ్డరోడ్డుపై తీసుకు వెళ్లడం పైన పలు అనుమానాలు వ్యక్తమవుతున్నారు. ఎందుకంటే వేదావతి మన మాల్యం దగ్గర ఉన్నామంటే హెచ్ఎల్‌సి కెనాల్ బ్రిడ్జి అది కూడా శిథిలావస్థితిలో ఉన్నది ఒక వేలా అధికూడా పడిపోతే రాకపోకలు రాయదుర్గం-ఉరవకొండ అంతే కాకపోకలు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. దయచేసి ఈ రోడ్డుకు సంబంధించిన అధికారులైతే హెచ్చెల్సీ కెనాల్ సంబంధించిన అధికారులు, పోలీస్ సిబ్బంది ఆ వాహనానికి వెనక్కి పంపించి వేరే రోడ్లో పంపించాడాలని కోరారు.

## వందేళ్లు వర్ధిల్లండి.... బండి క్రిష్టప్ప...

రాయదుర్గం, నవంబర్ 30 ప్రభాతవార్త:


నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న బండి కిష్టప్ప...

కళ్యాణం కమనీయం మీ జీవితం మీ పెళ్లి నూరేళ్లవంట అలాంటి మీ కొత్త జీవితంలో మీ పవిత్ర బంధం వందేళ్లు వర్ధిల్లాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండిక్రిష్టప్ప నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం బళ్లారి పట్టణంలోని కమ్మభవన్ కళ్యాణమండపంలో నిర్వహించిన బాలచంద్ర వారి ఆహ్వానం మేరకు వివాహ వేడుకల్లో ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, సభ్యులు, మిత్రులతో హాజరై నూతన దంపతులను బాలచంద్ర, రత్నలను దివించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడుముళ్ల బంధంతో ముడిపడిన మీ బంధం ఆనందమయంగా సాగాలని మీ జీవన గమ్యంలో ఒడుదుడుకులకు తావు లేకుండా అందమైన జీవితాన్ని గడపాలని వధూవరులకు సూచించారు. ఎలాంటి గొడవలు లేకుండా, సమస్యలను అధిగమిస్తూ ఒకరినొక్కరఉ అర్థం చేసుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలవాలని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, మిత్రులు హనుభోజిరావు, విశ్రాంతి ఉద్యోగి గిల్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణానికి జూలై వరకు తాగునీటి సమస్య ఉండదు...

రాయదుర్గం, నవంబర్ 30 ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు, అధికారులు...

పట్టణానికి వచ్చే జూలై వరకు ఎలాంటి తాగునీటి సమస్య ఉండదని మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అధ్యక్షతన మున్సిపల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాదానం ఇచ్చారు. ప్రస్తుతం ట్యాంకులో సంవృద్ధిగా నీరు ఉన్నాయని, వచ్చే జూలై నెల వరకు పట్టణానికి ఎలాంటి సమస్య ఉండదని ఆయన తెలిపారు. అనంతరం 23వ వార్డు కౌన్సిలర్ పద్మజ మాట్లాడుతూ తమ వార్డులో సక్రమంగా నీరఉ రావడం లేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కమీషనర్ మాట్లాడుతూ ఒక ముందు ఇలా జరుగకుండా చూస్తామని ప్రస్తుతం ట్యాంకులు ఉన్న నీరు సక్రమంగా వాడితే జూలై నెలాఖరు వరకు ఉంటాయని పేర్కొన్నారు. 8వ వార్డు కౌన్సిలర్ చెన్నవీర మాట్లాడుతూ తమ వార్డులో డ్రైనేజీ సమస్య ఉందని ఎన్ని రోజుల్లో తీరుస్తారని గత సంవత్సరం కాలంగా డ్రైనేజీ తమ సమస్యపై ప్రశ్నిస్తూనే ఉన్నానని పేర్కొన్నారు. రాయదుర్గంలో మహిళా సంఘాల డబ్బులను ఇష్టానుసారంగా వాడుకుంటున్నారని, లెక్కలు సరిగా రాయడం లేదని కౌన్సిలర్ పద్మజ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ పొరాళ్ల శిల్ప మాట్లాడుతూ గతంలో కూడా తమ దృష్టికి వచ్చాయని త్వరలోనే సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి తమను కూడా పిలవాలని విజ్ఞప్తి చేశారు. 19వ వార్డు సభ్యురాలు శారద మాట్లాడుతూ తమ వార్డులో కూడా నీటి సమస్య ఇబ్బందిగా ఉందని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం అజెండాలో ఉన్న అంశాలను సమావేశంలో చర్చించారు.

## బెనకల్ గ్రామ దళితులకు రక్షణ కల్పించాలి....

### దేవుని పూజించే హక్కు దళితులకు లేదా...? సాకే హరి.

కణేకల్లు, నవంబర్ 30 ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న దళితులు..

దేవుని దర్శించుకొని పూజించే హక్కు దళితులకు లేదా అని వివక్షత చూపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. గురువారం కణేకల్లు మండలంలోని బెనకల్లు గ్రామంలోని దళితులను ఆలమయ ప్రవేశం అడ్డుకున్నారని తెలియడంతో గ్రామాని సందర్శించి దళితులతో వాస్తవాలు తెలుసుకుని విలేఖర్లతో మాట్లాడారు. గ్రామంలో 27,28,29వ తేదీలల్లో గౌరి పూజ జరిగిందని, ఇందులో దళితులు ఎద్దుల పందెంలో తాము పాల్గొంటామని, పూజా కార్యక్రమాల్లోకి బోనాలు తాము తెస్తామని గ్రామ పెద్దలను కోరారని తెలిపారు. అయితే మీరు దళితులు అంటరాని వారు మీరు పాల్గొంటే అపశృతి జరుగుతుందని అడ్డుకోవడం జరిగిందన్నారు. దీంతో దళితులు పోలీసులను ఆశ్రయించగా పోలీస్, రెవెన్యూ అధికారులు గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో శుభకార్యాన్ని అందరూ కలిసి సందోషంగా జరుపుకోవాలని, కుల వివక్షతకు గురిచేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికి ప్రయోజనం లేకపోయిందన్నారు. దీంతో 28వ తేదీ రాత్రి దళితులు బోనాల ఊరేగింపుతో గౌరీపూజ కార్యక్రమానికి వస్తే కొంతమంది కరెంటు కట్‌చేసి దళితులపై ఈలలువేస్తూ కేరింతలు కొడుతూ రాళ్లతో దాడి చేయబోయారని ప్రత్యక్షంగా పోలీసులు ఉండడంతో దళితులు ప్రాణాలు కాపాడారని తెలిపారు. పోలీసులే లేకుంటే ఎంత ప్రమాదం జరిగి ఉండేదో అని ఊహించుకుంటేనే భయం వేస్తుందని గ్రామస్తులు తెలుపుతున్నారని వాపోయారు. ఇప్పటికి పోలీసులు దళితులను రక్షిస్తూ టార్చ్‌లైట్‌ల ద్వారా సీఐ యుగంధర్, ఎస్సై దుగ్గిరెడ్డి, పోలీస్ బందోబస్తు నడుమ ఆలయ ప్రవేశం చేయించడం సంతోషకరమన్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు సమన్వయం పరచడంతో శాంతి భద్రతలు ఏర్పడి దళితులపై జరిగే పెద్ద ప్రమాదం తప్పిందని భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదం, ఇబ్బందులు జరుగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి ఇంచార్జ్ చెలిమప్ప, గ్రామస్థులు గోవిందు, రామలింగ, శాంతరాజు, రామన్న, ఆనందు, రాజు, నాగన్న, వన్నూరుస్వామి, రామాంజినేయులు, జేఏసి నాయకులు అజయ్, రామకృష్ణ, ప్రతాప్, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త


కనకదాసు జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని గరుడాపురం గ్రామంలో కనకదాసు 536వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, సీనియర్ నాయకుడు మోరెపల్లి చౌళం మల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, మాజీ లీడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డీకె రామాంజినేయులు, మాజీ సర్పంచులు గాజుల శ్రీరాములు, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ గొర్ల గోవిందరాజులు, గోవిందరెడ్డి, గ్రామ కన్వీనర్ గంగాధర, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ లింగన్న, మాజీ వైస్ సర్పంచు రామచంద్ర, పాలబండ్ల రామన్న, కొండయ్య చౌదరి, హనుమంత, క్లస్టర్ ఇన్‌చార్జ్ సన్న తిమ్మరాయుడు, బోర్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

### -అక్రమ సంబంధమే ప్రాణం తీసిందా..!

లేపాక్షి, నవంబర్ 30 ప్రభాతవార్త


గంగాధర్ (ఫైల్‌ఫోటో)

మండలంలోని బిసలమానేపల్లి గ్రామంలో గంగాధర్ అనే యువకుడు అనుమానాస్పదస్థితిలో ఓ ఇంటిలో మృతి చెందినట్లు ఎఎస్ఐ సర్ఫుద్దీన్ తెలిపారు. ఎఎస్ఐ తెలిపిన మేరకు వివరాలు ఇలా వున్నాయి. లేపాక్షి గ్రామానికి చెందిన గంగాధర్ హిందూపురం రూరల్ మండలం చలివెందుల గ్రామానికి చెందిన శ్రావణితో వివాహం జరిగింది. అయితే గంగాధర్ పావగడ సమీపంలోని రావికుంట గ్రామానికి చెందిన అనిత అనే మహిళతో గత కొంతకాలంగా వివాహేతర సంబంధం ఏర్పరుచుకున్నాడు. ఈ నేపథ్యంలో తన భార్యకు తెలియకుండా గంగాధర్ అనితను పిలుచుకుని వచ్చి బిసలమానేపల్లి గ్రామంలో గత కొంతకాలంగా ఒక అద్దె ఇంటిలో వుంటున్నాడు. బుధవారం అనిత మరో మహిళతో కలిసి తొందరపాటుగా ఇంటికి గడియవేసి రహదారి వైపు వెళ్లినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ప్రతి రోజు గంగాధర్ రాత్రి వేళలో లేపాక్షిలోని తన భార్య వద్దకు వస్తుండేవాడు. బుధవారం రాత్రి రాకపోవడంతో అనుమానం రావడంతో గంగాధర్ కుటుంబసభ్యులు బిసలమానేపల్లిలో గంగాధర్ అద్దెకు తీసుకున్న ఇంటి వద్దకు వెళ్లి పరిశీలించగా గంగాధర్ విగతజీవుడై పడి వున్నాడు. గంగాధర్ మెడకు ఉరివేసినట్లు గుర్తులు వుండడంతో గంగాధర్ అక్రమ సంబంధం కలిగిన మహిళ తదితరులతో కలిసి హత్య చేసి వుండవచ్చన్న అనుమానాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. గంగాధర్ ఆత్మహత్య చేసుకున్నాడా లేక హత్యగావింపబడ్డాడా అన్న విషయం పోలీసుల విచారణలో తెలియాల్సి వుంది. మృతుని భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ సర్ఫుద్దీన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కనకదాసుకు ఘన నివాళి

హిందూపురం టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త


కనకదాసు విగ్రహం వద్ద దీపిక, తదితరులు

భక్త కనకదాసు జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక పట్టణంలోని మెయిన్‌రోడ్డులో వున్న కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం వడ్డించారు. అనంతరం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలో భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు, కురుబ కులస్తులు పాల్గొన్నారు.

## వాసవి పాఠశాలలో వైద్యశిబిరం

హిందూపురం టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త


వైద్యులను సన్మానిస్తున్న దృశ్యం

హిందూపురం పట్టణంలోని లేపాక్షి రోడ్డులో వున్న వాసవి విన్నర్స్ పాఠశాలలో గురువారం పట్టణానికి చెందిన ప్రముఖ దంతవైద్యులు భూపాలం విజయబాబు, శ్రీనివాసులు, మీనాక్షి, సమంతరెడ్డిలు పాఠశాలల విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ సభ్యులు వైద్యలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ ప్రెసిడెంట్ చంద్రమోహన్, వైస్‌ప్రెసిడెంట్ దాస సురేష్, కార్యదర్శి రాంప్రసాద్, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బలిజల వనభోజనాలకు తరలిరండి

హిందూపురం టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త


కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

ఈ నెల 3వతే దీన అనంతపురం నగరంలో నిర్వహించే బలిజల వనభోజన కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బలిజ కులస్తులు తరలిరావాలని సంఘం నాయకులు కోరారు. గురువారం హిందూపురం పట్టణంలోని లక్ష్మీపురంలో ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో బలిజ సంఘం నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు బలిజలకు ఆహ్వానపత్రికలను అందచేశారు.

## సచివాలయాన్ని పరిశీలించిన మండల పరిషత్ అధికారి

బెలుగుప్ప, నవంబర్ 30 ప్రభాతవార్త


హాజరు పట్టికను పరిశీలిస్తున్న మండల పరిషత్ అధికారి

మండల పరిధి లోని అనిమిరెడ్డిపల్లి గ్రామంలో మండల పరిషత్ అధికారి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి రామచంద్ర మాట్లాడుతూ.. గ్రామ సచివాల యానికి సంబంధించిన హాజరు పట్టిక, రికార్డులను తనిఖీ నిర్వహించారు. సచివాలయ సిబ్బందికి ప్రజలతో సమైఖ్యంగా ఉండాలని ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్‌కు ప్లేయర్స్‌ను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఆడియన్స్‌ను సైతం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సచివాలయ సిబ్బందికి, వాలెంటీర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షాలేము మినిస్ట్రీ 3వ వార్షికోత్సవం దినోత్సవం

గుమ్మఘట్ట, నవంబర్ 30 ప్రభాతవార్త


3వ వార్షికోత్సవ దినోత్సవ శుభాకాంక్షలతో కేక్‌కట్ చేస్తున్న జాన్‌పాల్

షాలేము ప్రార్థన మందిరం 3వ, వార్షికోత్సవ దినోత్సవ వేడుకలను గురువారం మండల పరిధిలోని ఎస్ కొత్తపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వితంతువులకు వస్త్రాలు షాలేము మినిస్ట్రీ ఆధ్వర్యంలోని గురువారం జిల్లా దైవజనులు ఎబ్బేజు సంఘ నాయకులు జాన్ పాల్‌ఇమ్మానియేల్‌లు మినిస్ట్రీ ఫౌండర్ అండ్‌డైరెక్టర్ జయపాల్ గోనభావి సంఘ పెద్ద ఫెయింటి తిమోతి సంఘ కాపరి జాన్సన్ చేతుల పంపిణీ చేసి 3వ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గుంటూరు దైవజనులు ఎబ్బేజు మాట్లాడుతూ.. షాలేము ప్రార్థన మందిరంలో దేవున నామమున సమస్తమును నీ వలననే కలిగెను గదా, దేవుడు ప్రతి విషయంలో కూడా మంచిగా గొప్పగా చేశాడని బైబిల్‌గ్రంథం చెబుతుందన్నారు.

## ఛలో నీలకంఠాపురం గోడ పత్రికల ఆవిష్కరణ

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

నేడు కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఛలో నీలకంఠాపురం గోడ పత్రికను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్బంగా నాయకులు మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి కోసం మరొకసారి కళ్యాణదుర్గం కాంగ్రెస్ పార్టీ అబ్యర్థిగా 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలన్న డిమాండ్‌తో డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డిని నియోజకవర్గానికి ఆహ్వానించడం కోసం డిసెంబర్ 8న ఛలో నీలకంఠాపురం బైక్ ర్యాలీని జయప్రదంచేయాలన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలారా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లారా నాయకులారా రఘువీరారెడ్డి అభిమానుల్లారా నియోజకవర్గ అభివృద్ధి ప్రేమికుల్లారా ఆలోచించండి, అభివృద్ధి, సంక్షేమమే తన ఏకైక అజెండాగా పనిచేసే డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డిని మరోసారి కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పోటీ చేయడానికి ఆహ్వానించి, 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి సహాయ కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి, పిసిసి సభ్యుడు తిమ్మప్ప, ఏ బ్లాక్ అధ్యక్షుడు జియావుద్దీన్, పట్టణ అధ్యక్షులు బోయ నాగరాజు, సీనియర్ నాయకులు మాల ఎర్రిస్వామి, ఫకృద్దీన్, శెట్టూరు మండల కన్వీనర్ మల్లయ్య, డిసిసి కార్యదర్శి కలిమి దాదాపీర్, కరీం, కరెంటు గోవిందు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఉద్దీప్ సింహా, కుందుర్పి కృష్ణమూర్తి, చాపిరి బలరాం, పరమేశ్వరప్ప, పాల్వాయి పార్థు, గోళ్ల తిప్పేస్వామి, నాగరాజు, రవి, నారాయణస్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కన్స్యూమర్ కేసులు ఆన్‌లైన్‌లో ఫైల్ చేయవచ్చు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న చల్లా కిషోర్ చౌదరి

అనంతపురంజిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్‌కౌన్సిల్ డైరెక్టర్, రాష్ట్ర ఉత్తమ వినియో గ, సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి అనంతపురంజిల్లా సివిల్ సప్లై కలెక్టర్, జిల్లా పౌర సరఫరాల అధికారి వారి ఆదేశాల ప్రకారం రానున్న జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సులలో భాగంగా శుక్రవారం కళ్యాణదుర్గంలోని శ్రీ వివేకానంద బిఎడ్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు ఏర్పాటు చేసిన సమావేశంలో చల్లా కిషోర్ చౌదరి ముఖ్య అతిథిగాపాల్గొని ప్రసంగిస్తూ ఈ మధ్య కాలంలో ఆన్లైన్‌లో, అమెజాన్ ఫ్లిప్‌కార్డు తదితర వాటిల్లో వస్తువులను కొనుగోలు చేసే క్రమంలో తక్కువ రేటు ఉన్న వస్తువులు పంపడం, డూప్లికేట్ వస్తువులు ఇవ్వడం, ఒక్కొక్కసారి ఆర్డర్‌లో వస్తువే ఉండకుండా ఖాళీ రావడం ఆన్‌లైన్ పేమెంట్స్, ఈ కామర్స్ ద్వారా జరిగే ఎలాంటి మోసాలను అరికట్టడంలో ముఖ్యంగా ఇలాంటి కేసులు వేయడానికి ఆ బ్రాంచ్ ఆఫీస్ జిల్లా లేకున్నా కన్స్యూమర్ కమిషన్‌లో కేసు ఫైల్ చేసే అవకాశం 2019 చట్టం సవరణ ద్వారా కలిగిందని కమిషన్‌కు అందరు వెళ్లే పనిలేకుండా ఆన్‌లైన్‌లో కమిషన్‌లో కేసు ఫైల్ చేయవచ్చని జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డైరెక్టర్ చల్లా కిషోర్‌చౌదరి, విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, కాలేజీ ప్రిన్సిపాల్ ఐదుకల్లు రామలింగప్ప, శివన్న, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, మహిళ సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, జర్నలిస్టు లింగప్రసాద్, రోజ్లీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి నాయకుల ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి'

బుక్కపట్నంరూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి శ్రీధర్ రెడ్డి

మండల పరిధిలోని క్రిష్ణాపురం సచివాలయం నందు వైఎన్ఆర్‌సిపి నాయకుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి (వై ఏపి నీడ్స్ జగన్) కార్యర్కమాన్ని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నిర్వహించారు. ఎంపిపి పి.శ్రీధర్ రెడ్డి, సచివాలయకన్వీనర్ డి.గోవర్ధన్ రెడ్డి, మండలకన్వీనర్ సుధాకర్ రెడ్డి, మండల వ్యవసాయసలహా మండలి అధ్యక్షులు కె.వెంకటచౌదరి, ఎంపిటిసి కేశవనాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా పాలన సాగిస్తున్నారని, రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజల భవిష్యత్తుమరింత పటిష్టం అవ్వాలంటే రాష్ట్రానికి మరొక్కమారు జగనే ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి.శ్రీనివాసులు, ఇఓఆర్‌డి ఇందిరాబాల, సచివాలయ కన్వీనర్ రమణ, దేవేంద్రయాదవ్, గృహసారథులు రఘు, నారాయణస్వామి, గ్రామ కమిటీ మెంబర్ కేశవయ్య తదితర వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారుతి విద్యామందిర్‌లో ఘనంగా తల్లిదేడ్రుల సమావేశం

కంబదూరు, నవంబర్ 30, ప్రభాతవార్త:


విద్యార్థులు వేసిన వివిధ ప్రజెక్టుల దృశ్యం

మండల కేంద్రం లోని ప్రవేట్ పాఠశా ల మారుతి విద్యా మంధీర్‌లో గురు వారం తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా కరస్ప డెంట్ సురేంద్ర మాట్లాడుతూ పిల్లలు విద్యలో రాణించా లంటే తల్లిదండ్రుల పాత్ర చాలా అవసర మని అన్నారు. ప్రత్యేకంగా విద్యార్థినీ, విద్యార్థులు వారు అభ్యసించిన విద్యలో సాధించిన పురోగతిని ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం విద్యా సంవత్సరంలో విద్యార్థులు సబ్జెక్టుల వారిగా నేర్చుకున్న అసైన్‌మెంట్ వివిధ ప్రయోగాలను తల్లిదండ్రుల ఎదుట ప్రదర్శించారు. దీంతో తమ పిల్లలు విద్యాలో అభివృద్ధి చెందుతున్న విధానం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల సిబ్బందిని తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## పేద ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యం

**ధర్మవరం,నవంబర్ 30,ప్రభాతవార్త:**


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

పేద ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యమని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్య దర్శి నాగభూషణ, కోశాధికారి సదర్శన్ గుప్తా తెలిపారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ కార్యాలయం లో ఈ నెల 10వ తేదిన నిర్వహించబడే ఉచిత కంటి అపరేషన్ల వైద్య శిబిరం యొక్క కరపత్రాలను వారు విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిభిరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 7 గంటల నుండి మధ్యహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబ డునని తెలిపారు.క్యాంప్ దాతలుగా కీర్తిశేషులు దాసరి కేశమ్మ,పెద్ద వెంకటేశులు జ్ఞాపకార్థం వీరి కుమారుడు దాసరి రమాదేవి,డివి వెంకటేశులు (చిట్టి) వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు.ఈ శిభిరం రోటరీ క్లబ్,శంకరా కంటి ఆసుపత్రి బెంగుళూరు జిల్లా అందత్వ నివారణ సంస్థ అనంతపురం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు.కావున ఈ ఆవకాశాన్ని పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో గల పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నరేంద్రరెడ్డి,సోలిగాల వెంకటేశ్వర్లు,గట్టు హరినాథ్,రమేష్,బోనాల శివయ్య,దాసరి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలను అదుకున్న ఏకైక ముఖ్య మంత్రి జగన్

**అమరాపురం,నవంబర్ 30,ప్రభాతవార్త:**


జండా ఆవిష్కరిస్తున్న నాయకులు

రాష్ట్రంలో అన్ని వర్గాలను అదుకున్న ఏకైక ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అమరాపురం ఎంపీపీ ఈరన్న. జడ్పిటిసి స్వారక్క నరసింహ మూర్తి తెలిపారు.మండల పరిధి లోని హేమవతి సచివాలం-2 నందు ఈ రాష్ట్రనికి జగన్ ఎందు కు కావాలంటే అనే కార్యక్రమం స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా ఎంపీపీ ఈరన్న,జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి,ఈఓఆర్‌డి నాగముని,మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్‌నాథ్.జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి.ఎంపిటిసి జయ రాం,సీనియర్ నాయకులు కెంకర మంజునాథ్ రెడ్డి,సచివాలయ కన్వీనర్ రంగనాథ్,కార్పొరేషన్ డైరెక్టర్ గగన,గ్రామ కార్యదర్శి నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భం గా ప్రజా ప్రతినిధులు నాయకులు వైసీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని కేంకర గ్రామం నందు చేపట్టారు.అనం తరం వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రనికి చాలా అవసరమన్నారు.రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్య మంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగే విధంగా ప్రజలు ఆశీర్వదించాలని వారు కోరారు.అనంతరం హేమావతి సచివాలయ పరిధిలో ప్రజలకు అందే సంక్షేమ పథకాల వివరాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆధికారుల సమక్షంలో డిస్ప్లే బోర్డుపై ప్రచురించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగరాజు,నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో వాల్మీకులకు సముచిత స్థానం కల్పించండి

**అమరాపురం,నవంబర్ 30,ప్రభాతవార్త:**


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మండల కేంద్ర మైన అమరా పురం పట్టణంలో వాల్మీకుల సోద రులు గురువారం ప్రత్యేక సమా వేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమం నందు రాష్ట్ర వాల్మీకి కార్యదర్శి తమదేపల్లి అనిల్ కుమార్ సత్యసాయిజిల్లా వాల్మీకి రాష్ట్ర సాధికారిక సభ్యుడు విరప సముద్రం మంజునాథ్‌లతో పాటు అమరాపురం మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు నిజ లింగప్ప పాల్గొన్నా రు.ఈ సందర్భంగా తమదేపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలో వాల్మీకులకు వచ్చే ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించాలని ఆయనడిమాండ్ చేశారు.ముఖ్యంగా సత్యసాయి జిల్లాలో అత్యధిక శాతం ఓటర్లు వాల్మీకులు ఉన్నారు.రాజకీయంగా తమకు పరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భాం నుండి వాల్మీకులు పార్టీ వెంట ఉన్నారని ఇప్పటి వరకు ఎన్నికల్లో టిడిపి తరపున తగిన ప్రాధ్యాత ఇవ్వలేదన్నారు.మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వాల్మీకులకు పార్లమెంట్ స్థానంతో పాటు ఎమ్మెల్యే టికెట్లను ప్రాధాన్యతను బట్టి కేటాయించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వీరపసముద్రం మంజునాథ్ మాట్లాడుతూ వాల్మీకులకు వయ్యే ఎన్నికల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.అదేవిధంగా వాల్మీకి సోదరులు మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి వినతిని సిద్దం చేసుకోని రెండు ఎమ్మెల్యే స్థానాలు ఒక హర్బన్ డెవలప్మెంట్ స్థానాలను కేటాయించి అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఎంపిటిసిలుగా,సర్పంచ్‌లుగా వాల్మీకులకు మంచి అవకాశాలు ఇవ్వాలని వారు అందులో పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నందు వాల్మీకి నాయకులు నాగరాజ్,మాజీ ఎంపిటిసి ధనుంజయ,అమరాపురం వాల్మీకి సంఘం అధ్యక్షులు నిజలింగప్ప, మంజు, నాని, రవికుమార్, ఓబులేశప్ప, దాసప్ప.హనుమంతరాయ,శ్రీనివాస్,నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర-ఉపాధి గృహనిర్మాణంపై సమీక్ష

**అగళి, నవంబర్ 30 ప్రభాతవార్త**


సమీక్ష చేస్తున్న ప్రత్యేక అధికారి

అగళి ఎంపిడి ఓ కార్యాల యంలో ప్రత్యేక అధికారి చంద్ర శేఖర్ అధ్యక్షతన ఆడుదాం ఆంధ్ర అనే అంశంతో పాటు ఉపాధిహా మీ పనులు, గృహ నిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా 15 ఏళ్ల పైబడిన బాలబాలికలు క్రికెట్, వాలీబాల్, కోకో, కబడ్డీ, బాడ్మింటన్ అంశాలపై పోటీలు నిర్వహిస్తామని, డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆటల్లో పాల్గొనేవారు సచివాలయాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, సచివాలయ పరిధిలో విజయం సాధజంచిన వారు, మండల స్థాయిలో విజయం సాధించిన వారిని తాలూకా స్థాయిలో అక్కడి నుంచి జిల్లా స్థాయి, అక్కడి నుంచి రాష్ట్రటస్థాయిలో పోటీలు నిర్వహిస్తామని పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులుగా నగదు ప్రోత్సాహకాలను అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలానికి 236 ఇళ్లు మంజూరు అయిన వాటి అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. అదే విధంగా ఉపాధిహామీపై కూడా సమీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవి ప్రసాద్, కార్యదర్శిలు రంగనాథ్, అశోక్, వేణు, హౌసింగ్ ఏఈ అరుణ్‌కుమార్, ఉపాధి టీఎలు పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థ గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తోంది..!

**-జగన్ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయం సచివాలయాల ఏర్పాటు -నెరమెట్ల నూతన సచివాలయం ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

**ఉరవకొండ, నవంబర్ 30 ప్రభాతవార్త**


సచివాలయాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

గాంధీ జీ కలలుగన్న గ్రామ స్వరాజ్యంను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహ న్‌రెడ్డి గ్రామ సచి వాలయాల ద్వారా బాటలు వేశారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వే శ్వరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నెరమెట్ల గ్రామం లో 40 లక్షల రూపాయల వ్యయంతో నూత నంగా నిర్మించిన గ్రామ సచివా లయంను ఆయన


సచివాలయ ఆవరణంలో మొక్క నాటుతున్న దృశ్యం

గురువారం గ్రామ సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి, ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, మండల ఇంజనీర్ కె.మధుసూదన్‌రావుతో కలిసి రిబ్బన్ కత్తిరించి లాంఛనంగా ప్రారంభించి పూజాకార్యక్రమాల్లో పాల్గొని సచివాలయఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సచివాలయ వ్యవస్థ రాకముందు ప్రజలు చిన్న చిన్న పనులకు సైతం మండల కేంద్రాలకు వచ్చి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అయితే సచివాలయ వ్యవస్థ ద్వారా ఉన్న గ్రామంలోనే అన్ని శాఖలు, విభాగాల అధికారులు దాదాపు 1.5 లక్షల మందిని అందుబాటులోకి తెచ్చి 550 పైచీలకు పౌర సేవలను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పర్వతప్ప, ఎంపీటీసీ శోభ, పంచాయతీ కార్యదర్శి వి.మహేష్, వీఆర్ఓ మన్సూర్, వైసీపీ రూరల్ మండల అధ్యక్షులు బోయ సుంకన్న, పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, ఎంపీటీసీలు ఈశ్వర్‌బాబు, వన్నూరుసాబ్, సచివాలయ కన్వీనర్ రామకృష్ణ, నాయకులు ఆనందరెడ్డి, గెలుపురెడ్డి, చిన్న పర్వతరెడ్డి, హనుమంతు, రామాంజినే యులు, లింగన్న, మర్రెగౌడ, సురేష్, హొన్నూరుస్వామి, నాగిరెడ్డి, వసంత్‌రెడ్డి, వీరారెడ్డి, పర్వతప్ప, నింబగల్లు హనుమప్ప, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలకు వాట్సాప్ ద్వారా అభ్యంతరాల జాబితాలు..!

**-రాజకీయ పార్టీల సమావేశంలో అందించిన అధికారులు**

**ఉరవకొండ, నవంబర్ 30 ప్రభాతవార్త**


రాజకీయ పార్టీల సమావేశం దృశ్యం

ప్రధాన రాజకీయ పార్టీలు వైసీపీ, టీడీపీలు ఎన్నికల సంఘానికి ఇచ్చిన ఫారమ్-7 అభ్యం తరాల జాబితాలు, వాటిపై విచారణ జరిపి తీసుకున్న చర్యల నివేదికలను అధికారులు రాజకీ య పార్టీల ప్రతిని ధులకు వాట్సాప్ ద్వారా అందించారు. పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం మధ్యాన్నం రాజకీయ పార్టీల సమావేశం ఉరవకొండ ఏఈఆర్ఓ, తహశీల్దార్ జి.శ్రీదరమూర్తి అధ్యక్షతన జరుగగా కూడేరు, విడపనకల్లు తహశీల్దార్లు శేషారెడ్డి, ఈరమ్మ, వజ్రకరూరు డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ జి.మునీంద్ర రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. అభ్యంతరాల జాబితాలు తమకు ఇవ్వాలని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పట్టుబట్టిన క్రమంలో తహశీల్దార్ స్పందించి వారికి వాట్సాప్ ద్వారా జాబితాలు, నివేదికలు అందించారు. పర్మనెంట్ షిఫ్ట్ అయిన ఓటర్లకు ఫార్మెట్-బి ద్వారా ఇచ్చిన నోటీసులకు సమాధానాన్ని నోటీసులు అందుకున్నవారు ఇవ్వాలా లేక అందరివీ ఒక్కరే తెచ్చి ఇవ్వొచ్చా అని పలువురు సందేహాలు వ్యక్తం చేయగా అధికారులు మాట్లాడుతూ నోటీసులు అందుకున్న వారు లేదా వారి రక్తసంబంధీకులు మాత్రమే సంజాయిషీను నేరుగా తహశీల్దార్లకే ఇవ్వాల్సి ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సీనియర్ సహాయకులు యం.బి.సాయి కృష్ణవంశీ, వైసీపీ ప్రతినిధి ఏ.సి.ఎర్రిస్వామి, టీడీపీ ప్రతినిధులు ఎన్.విజయభాస్కర్, నూతేటి వెంకటేష్, మోపిడి గోవిందు, బెలుగుప్ప మల్లి, తిప్పయ్య, కాంగ్రెస్ ప్రతినిధులు సోనియా శీనా, ఇంద్రావతి ఓబులేసు, సీపీఎం ప్రతినిధి ఎ.రంగారెడ్డి, క్రిష్ణమూర్తి, సీపీఐ ప్రతినిధులు తలారి మల్లి, చెన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎవరు సీఎం కావాలో నిర్ణయించుకోండి

**- వైకాపా నాయకులు**

**అగళి, నవంబర్ 30 ప్రభాతవార్త**


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎవరు ముఖ్యమంత్రి కావా లో ప్రజలు నిర్ణయిం చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని, జగన్ వస్తేనే ఈ రాష్ట్రం అభజవృద్ధి, సంక్షే మం దిశగా పయని స్తుందన్నారు. నర్సాంబుది, రామనపల్లి పంచాయితీలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సంక్షేమ బోర్డును ప్రారంభించిన అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీ నివాస్, జేవిఎస్‌కన్వీనర్ మహేంద్ర, శివన్నలు మాట్లాడుతూ.. మరొక్కసారి జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీనివాస్, సర్పంచు సరస్వతి వెంకటస్వామి, కృష్ణప్ప, జెసి కన్వీనర్ మహేంద్ర, ఎంపిటిసి సతీష్, రంగయ్య, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, విమలారాధ్య, శివకుమార్, సింగిల్ విండో అధ్యక్షులు జయరామప్ప, ఎంపిటిసి నజీర్, సర్పంచు నారప్ప, లింగరాజు, సత్యప్ప, నాగరాజు, రంగనాథ్, గోవిందప్ప, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఎస్ఎఫ్ఐ పోస్టర్లు విడుదల

**గుత్తి, నవంబర్ 30 ప్రభాతవార్త**


పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ పోస్టర్లను విడుదల చేశారు. వచ్చే 5,6 తేదీల్లో కళ్యాణదుర్గంలో సభలు నిర్వహిస్తామన్నారు. భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక, ఉద్యమాల రూపకల్పన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, రాజు, షాషావలి, ఖాజా, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలిప్పిస్తానంటూ ఆమాయకులకు కుచ్చుటోపి..!

**-రూ.లక్షలు వసూళు చేసుకొని ముఖం చాటేస్తున్న ఘనుడు**

**-న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన బాధితులు**

**ఉరవకొండ, నవంబర్ 30 ప్రభాతవార్త**

రైల్వేతోపాటు వివధ ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో ఉద్యోగాలిప్పి స్తానంటూ అమాయకులను నమ్మించి వారి నుండి లక్షలాది రూపాయలు డబ్బులు వసూళు చేసుకొనే ఘరానా మోసగాడి ఉదంతం మరోమారు తెరమీదకు వచ్చింది. ఉద్యోగాలిప్పిస్తామంటూ మధ్యవర్తికి దాదాపు 2 లక్షల రూపాయలు నగదు ఇచ్చి మోసపోయామని మాకు న్యాయం చేయాలంటూ పట్టణానికి చెందిన కొందరు బాధితులు గురువారం ఉరవకొండ పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. దీంతో సదరు మధ్యవర్తిను పోలీస్ స్టేషన్‌కు రప్పించిన పోలీసులు బాధితులకు అతను కొంత డబ్బులు వెనక్కు ఇచ్చేలా ఒప్పొందం కుదిర్చి తీవ్రంగా మందలించినట్లు సమాచారం. కాగా ఉద్యోగాలిపిస్తానని వివిధ మార్గాల ద్వారా డబ్బు వసూళు చేసే ఘరానా మోసగాడు ఇదివరకే అమాయకుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని లక్షలాది రూపాయలు వసూళు చేసుకొని మోసం చేసి ఆ డబ్బుతో విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్నాడని తెలిసింది. గట్టిగా డబ్బులు కావాలని ఎవరైనా ప్రశ్నిస్తే వారిని బెదిరిస్తున్నాడని సమాచారం. పోలీసులు సమగ్ర విచారణ జరిపితే సదరు ఘరానా మోసగాడి చేతిలో మోసపోయినవారు కుప్పలుతెప్పలుగా బయటకు రావడంతోపాటు ఈ గ్యాంగ్‌లో ఎవరెవరు సూత్రదారులు, పాత్రదారులో తేటతెల్లం కానుంది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గుత్తి, నవంబర్ 30 ప్రభాతవార్త**


ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన దృశ్యం

63 జాతీయ రహదారిపై రజాపురం గ్రామ శివారులో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. బళ్లారికి చెందిన ప్రసాద్ అనే లారీ డ్రైవర్ క్లీనర్ మల్లికార్జునతో కలిసి తన లారీకి తాళ్లు కట్టుకుండుండగా మరొక లారీ ఢీ కొంది. ఈ ప్రమాదంలో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన మల్లికార్జునను చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా కనకదాసు జయంతి

**గుత్తి, నవంబర్ 30 ప్రభాతవార్త**


విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

పట్టణంలో గురువారం టిడిపి ఆధ్వర్యంలో కురబల ఆరాధ్యదైవం కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత కన్వీనర్ సుధాకర్‌నాయుడు, మాజీ సర్పంచు సుంకన్న, శివ, పవన్, రాము, రమేష్, జనార్ధన్, రామాంజి, పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ వర్ధంతి వేడుకలు

**గుత్తి, నవంబర్ 30 ప్రభాతవార్త**


చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం గురుజాడ అప్పారావు 108 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు రచయిత, తెలుగు వైతాలికునిగా ఆయన రచనలు అద్భుతమని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, రామమోహన్, కుళ్లాయిబాబు, లక్ష్మీనారాయణరెడ్డి, నారాయణరెడ్డి, శామ్యుల్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునిక వసతులతో తీర్చిదిద్దాలి


సమావేశంలో మాట్లాడుతున్న ట్రైనింగ్ అధికారులు చంద్ర, రామ్మోహన్, మురాజీలు

**మడకశిర టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో మండలంలో ఎంపికైన అంగన్‌వాడీ కేంద్రాలను అత్యాధునిక వసతులతో అద్భుతంగా తీర్చిదిద్దాలని ట్రైనింగ్ అధికారులు కొత్తచెరువు ఎంఈఓ జై చంద్ర, టిసిఎస్, డిఆర్‌పి రామ్మోహన్, జెపిసి నాడు-నేడు అధికారి మొరాజీ యాదవ్‌లు సూచించారు. స్థానిక డిగ్రీ కాలేజ్ ఆవరణంలో సిడిపిఓ నాగ మల్లేశ్వరి అధ్యక్షతన మన అంగన్‌వాడీ, నాడు-నేడు అంగన్‌వాడీ అభివృద్ధి కమిటీలకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ను ప్రీప్రైమరీ స్కూల్స్‌గా మార్చడం శుభ పరిణామమన్నారు. కొత్త కేంద్రాల నిర్మాణం, అప్‌గ్రేడ్‌చేసిన అంగన్‌వాడీ కేంద్రాలనిర్మాణంలో అన్ని ప్రమాణాల ను పాటించాలన్నారు. మండలంలో నాడు-నేడు స్కూల్స్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారని, ఆస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చి దిద్దాలన్నారు. కార్యక్రమంలో మడకశిర ఎంఈఓలుభాస్కర్‌రవి శ్రీధర్ చంద్రశేఖర్‌నాయుడు, గుడిబండ సిడిపిఓ, సూపర్‌వైజర్లు శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏమి అభివృద్ధి చేశావని గ్రామాల్లో పర్యటిస్తున్నావ్..

**రామగిరి, నవంబర్ 30 ప్రభాతవార్త**


విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

గ్రామాలలో ఏం అభి వృద్ధి చేశావని పర్యటిస్తు న్నావని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని టీడీపీ నాయకులు ప్రశ్నిం చారు. గురువారం సాయం త్రం దుబ్బార్లపల్లిలో జరిగిన విలేకరుల సమావే శంలో టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, నాయకులు వెంకటేష్, రంగనాయకులు,ఓబుళపతి తదితరులు మాట్లాడారు. గ్రామాలలో ఎక్కడైనా తట్టెడు మన్ను వేశారా మరెక్కడైనా గుంతలపై మట్టి వేయలేదు. ముఖ్యంగా దుబ్బార్లపల్లిలో పెన్నానది కాలువ కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందలేదు. ఆ కాలువ పనులు ఎక్కడి అక్కడ ఆగిపోయాయన్నారు. ఏదో ఒకసారి కొద్దిగా నీళ్లు తెచ్చి దేవునిదయతో వర్షాభావంతో డ్యాం నిండితే అది కూడా నీ గొప్పలు చెప్పుకున్నావన్నారు. వచ్చిన నీటిని వదిలేసి డ్యాంలో నీరు లేకుండా చేసి భూ గర్భ జలాలు పూర్తిగా లేకుండా చేశామన్నారు. ఇంత కన్నా నీవు చేసిన మేలు ఏదైనా ఉందా అని తోపుదుర్తిని నిలదీశారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి అందలేదని, అతేకాకుండా ఎలాంటి సహాయం లేదన్నారు. తీవ్ర కరువు పరిస్థితులు నెలకొంటే కరువు మండలంగా కూడా ప్రకటించ లేదన్నారు. ఆర్‌బికెను ఇంతకు మునుపే ఎఆరంభించారని, అయినా మళ్లీ రెండవ సారి ప్రారంభించడం మీకు సిగ్గు అని పించలేదా అని వారు విమర్శించారు. పింఛన్‌లు, హౌసింగ్‌ల్లో కానీ తీవ్ర అన్యాయం జరుగుతుందని, అర్హులైన వారికి న్యాయం జరగలేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు కుళ్లాయప్ప, నారాయణస్వామి, రవి, సుబ్బిరెడ్డి, బెస్త శ్రీరాములు, బెస్త నారాయణ, మల్లేషు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**కనగానపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త**


లబ్దిదారులకు గ్యాస్ సిలిండర్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

మండల కేంద్రం లో గురువారం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద మంజూరైన ఉచిత గ్యాస్ సిలిండర్లను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకా ష్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖ ర్‌రెడ్డి చేతుల మీదుగా 550 మంది లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మహిళలు కట్టెల పొయ్యి మీద వంటలు చేసి అనారోగ్యానికి గురవుతున్నారని తెలుసుకొని వారికి ఆయన హయాంలోనే ఉచితంగా గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అలివేలమ్మ, సింగిల్ విండో ప్రెసిడెంట్ వలగొండ భాస్కర్, జిల్లా గొర్రెల మేకల ఫెడరేషన్ చైర్మన్ పసుల నరసింహాగౌడ్, జడ్పిటిసి మారుతి ప్రసాద్, వైసీపీ నాయకులు గంగుల సుధీర్‌రెడ్డి, ప్రభాకర్, మన్నల మురళీ, వేపకుంట సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కిట్లను అందజేసిన ఎంపిడిఓ

**కనగానపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త**


కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపిడిఓ అలివేలమ్మ

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కింద మంజూరైన స్పోర్ట్స్ కిట్లను పంచాయితీ కార్యదర్శిలను ఎంపిడిఓ అలివేలమ్మ అందజేశారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, టైపిస్ట్ కెబి నరేష్, పంచాయితీ కార్యదర్శిలు సుధాకర్‌రెడ్డి, మల్లికార్జున, రఘురామిరెడ్డి, సచివాలయ కార్యదర్శిలు జెన్నే అశోక్, హరి, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## కరువు మండలంలో విస్తృతంగా కరువు పనులు చేపట్టండి

**తాడిమర్రి, నవంబర్ 30 ప్రభాతవార్త**


సమావేశంలో మాట్లాడుతున్న ఎండిఓ

తాడిమర్రి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిన దృష్ట్యా అన్ని గ్రామాల్లో విరివిగా కరువు పనులు చేపట్టాలని ఎండిఓ విజయలక్ష్మి తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాడిమర్రి మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. కావున కూలీలకు పనులు లేవన్న ఆలోచన రానివ్వకుండా అడిగిన వారందరికీ పనులు ఇవ్వాలని, వలసలు నివారించాలని, కూలీలు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా సొంత గ్రామాల్లోనే పనులు నిర్వతించేలా చూడాలన్నారు. ఫారం పాండ్లు, నీటి గుంతలు తదితర ఇతరాత్ర పనులను చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర సిబ్బంది కృషి చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కన్సల్టీ సంజీవరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ యుద్ధ భేరి మహాసభ రద్దు

**పుట్టపర్తి టౌన్, నవంబర్ 30, ప్రభాతవార్త**

నవంబర్ 30వ తేదిన జరగవలసిన మాదిగల యుద్ధభేరి సభను తాత్కాలికంగా రద్దు అయినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమతి ఓబులేసు తెలిపారు. గురువారం సాయిఅరామం నందు ఆయన మాట్లాడుతూ, యుద్ధభేరి మహాసభను జనవరి 31కి వాయిదా వేయడం జరిగిందని, తెలంగాణ ఎన్నికలలో భాగంగా మందకృష్ణ మాదిగ ఏర్పాటు చేసిన తెలంగాణ సభలో ప్రధాని నరేంద్రమోడి ఎస్‌సి వర్గీకరణ కమిటీ వేస్తామని మరోసారి కల్లబొల్లిమాటలు చెప్పి మోసగిస్తున్నారన్నారు. 10 సంవత్సరాల క్రితమే మోది గెలిచిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీఇచ్చి, ఇప్పుడు మళ్ళీ ఎన్నికలు సమీపించడంతో నిప్పులపై నీళ్ళు చల్లిన చందంగా తూతూ మంత్రం ప్రకటన విడుదల చేశారన్నారు. ఇప్పుడు జరిగే శీతాకాల సమావేశంలో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ఆమోదించి మాటనిల బెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే ఏపి ఎన్నికల్లో బిజెపిని ఓడించడానికి మాదిగ కుల సంఘాలు ఏకతాటిపై నడచిసత్తాచాటుతా మన్నారు. రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాది గంగిశెట్టి, జిల్లా ఇన్‌చార్జ్ పెదపల్లి తిప్పయ్య, రాయలసీమ జిల్లాల కార్యదర్శి సోమందేపల్లి రామాంజినేయులు, జిల్లా కార్యదర్శి విజయ్‌కు మార్, పెనుకొండ తాలూకా అధ్యక్షులు నరసింహులు, గౌరవాధ్యక్షులు ఈశ్వరయ్య, జిల్లాకన్వీనర్ ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త కనకదాసు జయంతి

**పుట్టపర్తి, నవంబర్ 23, ప్రభాతవార్త**


భక్తకనదాసు చిత్రపటానికి నివాళుర్పిస్తున్న కురువలు దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో భక్తకనకదాసు 536వ జయంతిని కురుబ సంఘం నాయకులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ, గౌరవాధ్యక్షులు కురుబ శివానంద, జనరల్ సెక్రెటరీ బన్యాల రమేష్, ప్రచార కార్యదర్శి కేసాని ఆదినారాయణ, ఉపాధ్యక్షులు కురుబ పవన్, పెప్సీ ప్రభాకర్, కమ్మన్న, నారాయణ స్వామి, ట్రెజరర్ పార్థసారథి, టౌన్ కన్వీనర్ కిష్టప్ప, కార్యదర్శి జి.నాగరాజులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా భక్తకనకదాసు జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగిం దని, కురుబలు ఎన్నోరాజ్యాలను స్థాపించి, పాలించి ప్రఖ్యాతి గాంచారన్నా రు. కురుబ గురువులు కనకాచార్యులు, పూజారులు, గౌడ్లు, పిన్నపెద్దలు, కోలుకాళ్ళు, అలుగువారు, బలివారు,గురవయ్యలు, డోలు కళాకారులు, గగరు, జోగి, గుడికట్టు కాపులు మన ఆచారాలను తరతరాలుగా కాపాడు తూ, వారసత్వంగా భావితరాలకు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు ప్రవీణ్, మహేష్, బండి నారాయణ స్వామి, సామకోటి మహేష్, ఈశ్వరయ్య, అంజినప్ప, బండి మంజు, నాగరాజు, నారాయణ స్వామి, నాగార్జున,చెన్నయ్య, ఆకులేటి రాజా, గిరక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగనన్నకు చెబుదాం రద్దు

**పుట్టపర్తి, నవంబర్ 30, ప్రభాతవార్త**

పెనుకొండ మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంను రద్దు చేసినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విషయాన్ని గమనించి సమస్యల పరిష్కారం నిమిత్తం వ్యయ ప్రయాసాలకు ఓర్చి అర్జీదారులు పెనుకొండ మండల కేంద్రానికి రావద్దని ఆ ప్రకటనలో తెలియజేశారు.

# జగనన్న పాలనలో అన్ని వర్గాలకూ న్యాయం

ఓబుళదేవరచెరువు, నవంబర్ 30, ప్రభాతవార్త : జగనన్న పాలనలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎంపీపీ పర్వీన్‌భాను అన్నారు. గురువారం ఓడీచెరువు సచివాలయం-1, 2 పరిధిలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపి మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని 98 శాతం హామీలను అమలు చేశారన్నారు. రాజకీయ జోక్యం లేకుండా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి వాలంటీర్ల ద్వారా ప్రజల గుమ్మం వద్దకే పరిపాలనను తీసుకువచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి నిరాటకంగా కొనసాగాలంటే మరోమారు సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర ్పంచ్ గో విందు, ఎంపీడీఓ వరలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి రామ లింగారెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్ణారెడ్డి, రూరల్ కన్వీనర్ రాజు నాయుడు, రాష్ట్ర మైనా ర్టీ కార్యదర్శి షామీర్‌బాష, వ క్ఫ్ బోర్డు జిల్లా కార్యవర్గ సభ్యు లు జౌళి బాబా, మైనార్టీ సెల్ అధ్య క్షుడు బాబ్జాన్, మండల అగ్రి బోర్డు ఛైర్మెన్ లక్ష్మిరెడ్డి, నాయకులు హిదాయతుల్లా, జానీ బాష తదితరులు పాల్గొన్నారు.



వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి శ్రేణులు

# సాదాసీదాగా మున్సిపల్ కౌన్సిల్ మీట్

కదిరి, నవంబర్ 30 ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఛైర్‌పర్సన్ నజిమున్నీసా అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ మీట్ గురువారం సాదాసీదాగా జరిగింది. కౌన్సిల్ ప్రారంభం కాగానే ఇద్దరు ముగ్గురు కౌన్సిలర్లు తప్పా ఇతరులు ఎవ్వరూ ప్రజా సమస్యలు, ఇతర అంశాలపై చర్చించకుండానే అజెండాలోని 9వ అంశాన్ని తిరస్కరించి మిగిలిన అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అంతకు ముందు కౌన్సిలర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించలేదని, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుం టున్నారని, కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కమిషనర్ శ్రీహరిబా బు విచారించి చర్యలు తీసుసకుంటామన్నారు. మరో కౌన్సిలర్ షబ్బీర్ మాట్లాడుతూ.. వార్డులలోఅభివృద్ధి పనులు జరగలేదని, కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని అలాంటి కాంట్రాక్టర్లపై చర్యలు చేపట్టాలని తెలిపారు. వార్డుల్లో నెల కొన్న సమస్యలు పరిష్కారం కాకపోవడ ంతో ప్రజలు ప్రశ్నిస్తున్నారని వాపోయారు. స్పందించిన అధికారులు సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామనానరు. అనంతరం పట్టణంలో టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటుకు అనుమ తులు మంజూరు చేయాలని కౌన్సిలర్లు మున్సిపల్ ఛైర్‌పర్స న్ నజిమున్నీ సా సాధిక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కౌన్సి లర్లు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

# యువసైన్యం ఆధ్వర్యంలో మాలదారులకు అన్నదాన వితరణ

ఓబుళదేవరచెరువు, నవంబర్ 30, ప్రభాతవార్త : మానవ సేవే మాధవ సేవకు నిదర్శనంగా ఓడీచెరువు మండలానికి చెందిన యువసైన్యం సభ్యులు అయ్యప్పస్వామి మాలలు దరించిన భక్తులు అన్నదాన వితరణ చేపట్టారు. మండల పరిధిలోని యం కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయం వద్ద గురువారం యువసైన్యం గ్రూపుకు చెందిన లడ్డూ బాబ్జాన్, మోహన్‌రెడ్డి, గణేష్, సద్దాం, అనిల్, షాకీర్‌లు తమ వంతు సేవా కార్యక్రమాల్లో భాగంగా దీక్షలో ఉన్న మాలదారులకు అన్నదాన వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడుతో పాటు పలువురు ప్రముఖులు వారి సేవానిరతిని కొనియాడారు. గతంలో కూడా ఎన్నో సందర్భాల్లో తమ సొంత నిధులను వెచ్చించి యువసైన్యం సభ్యులు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆపన్న హస్తం అందించారన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో బంధువులు, స్నేహితులు సైతం తలదించుకుని వెళుతున్న సందర్భంలో కరోనా బాధితుల పట్ల జాలి, కరుణ చూపి వారికి అన్ని విదాలా ఆదుకున్నారు. కోరానాతో మరణించిన వారికి అంతిమ సంస్కారాలు చేపట్టి అందరి చేత మన్ననలు పొందారన్నారు.



యువసైన్యం ఆధ్వర్యంలో మాలదారులకు అన్నదాన వితరణ

# మహమ్మదాబాద్‌లో సివిల్ రైట్స్ కార్యక్రమం

అమడగూరు, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలో సివిల్ రైట్స్ కార్య క్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ వెంకటరెడ్డి, ఎస్ఐ బలరాం, ఆర్ఐ ఈశ్వరయ్య, తదితరులు హాజరయ్యారు. ఇందులో భాగంగా ప్రజలకు భారతదేశ చట్టాలపై ప్రాథమిక హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

# విద్యార్థులను పరామర్శించిన వైసీపీ నాయకులు సాధిక్

కదిరి, నవంబర్ 30 ప్రభాతవార్త

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను వైకాపా నాయకులు, మున్సి పల్ ఛైర్‌పర్సన్ భర్త పరికి సాధిక్ పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుస ుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అండగా ఉంటామని భరోసా కల్పించారు.



విద్యార్థులను పరామర్శిస్తున్న వైసీపీ నాయకులు సాధిక్

# మహమ్మదాబాద్‌లో సివిల్ రైట్స్ కార్యక్రమం

అమడగూరు, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలో సివిల్ రైట్స్ కార్య క్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ వెంకటరెడ్డి, ఎస్ఐ బలరాం, ఆర్ఐ ఈశ్వరయ్య, తదితరులు హాజరయ్యారు. ఇందులో భాగంగా ప్రజలకు భారతదేశ చట్టాలపై ప్రాథమిక హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కటారుపల్లిలో ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం

గాండ్లపెంట, నవంబర్ 30, ప్రభాతవార్త: గాండ్లపెంట మండలం కటారుపల్లి సచివాలంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా సచివాలంలో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డు ఓపెనింగ్ వాలంటీర్లకు మెటీరియల్ పంపిణీ అనంతరం వైసీపీ జెండా పథకావిష్కరణ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, వాలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.



వైసీపీ జెండా ఆవిస్కరిస్తున్న దృశ్యం

# దాస శ్రేష్టుడు కనకదాసు కీర్తనలు నేటికీ మానవాళికి అవశ్యం

## - 536వ భక్త కనకదాసు జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి



శ్రీ కనకదాసు జయంతి ఆచరణ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

బళ్లారి, నవంబర్30, ప్రభాతవార్త; భక్త కనకదాసు తాత్విక బోధనలు, కీర్తనలు మానవాళికి ఆదర్శనీయమైనవని, మహానీయుల తాత్విక, ఆధ్యాత్మిక బోధనలు, కీర్తనలు నేటి యువకులకు స్ఫూర్తిదాయకం కావాలని స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక రాఘవ కళామందిరంలో గురువారం జరిగిన భక్త కనకదాసు 536వ జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కనకదాసు ఆధ్యాత్మిక బోధనలు, కీర్తనల ద్వారా సమాజంలో ధర్మ సంస్థాపనకు కారణమయ్యాయని, అలాగే బ్రిటీష్ దొరలను తరిమికొట్టిన కన్నడిగుడు, కురుబ సమాజం వీరుడిగా పేరుపొందిన సంగొల్లి రాయన్నలాంటి పరాక్రమవంతులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని చరిత్రలో చిరస్థాయిగా నిలబడిపోయారని, రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కురుబ సమాజానికి చెందిన వ్యక్తి కాగా, రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చి అనేక యోజనలు రూపొందించారు. ప్రభుత్వ సౌలభ్యాలను కురువ సమాజం ప్రజలు వినియోగించుకొని సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చెప్పారు. జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా మాట్లాడుతూ భక్త కనకదాసు వచన సాహిత్యాలు అభ్యాసం చేయాలని నేటి విద్యార్థులు, యువకులు కనకదాసు కీర్తలు తమకు వీలు దొరకినప్పుడల్లా పఠనం చేయాలని, ఆయన జీవన విలువలు, సిద్ధాంతాలు అలవర్చుకుంటే ప్రతిఒక్కరి జీవితం కచ్చితంగా సుగమమవుతుందని చెప్పారు. కన్నడ ఉపన్యాసకుడు బి.ఎర్రిస్వామి కనకదాసు జయంతి ఆచరణపై విశేష ఉపన్యాసం చేశారు. 15,16 శతాబ్దాల్లో జనప్రియమైన ముఖ్య హారిదాసుల్లో కనకదాసు ఒకరని, దాస సాహిత్యంలో జీవన పాఠాన్ని మానవజాతికి అందించారని, కనకదాసు కర్ణాటక కీర్తన సాహిత్యంలో అశ్వినిదేవతలకు పోల్చడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంలో ఉప మేయర్ బి.జానకి, జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు, ఏడీసీ మహ్మద్‌జుబేరా, కార్పొరేటర్ ఈరమ్మ, కన్నడ కల్చర్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి.హొన్నూరప్ప, జిల్లా కురుబర సంఘం అధ్యక్షుడు గాదిలింగన్నగౌడ, పాలికె సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బళ్లారి జిల్లాలో తగ్గుముఖం పట్టిన హెచ్‌ఐవీ కేసులు

## - నిరంతర పరీక్షలు, చికిత్సతో చర్యలు ముమ్మరం.... డీహెచ్‌ఓ డాక్టర్ వై.రమేష్‌బాబు

బళ్లారి, నవంబర్30, ప్రభాతవార్త; బళ్లారి జిల్లాలో హెచ్‌ఐవీ కేసులు క్రమేణా తగ్గుముఖం పడుతున్నాయని, దీనికి కారణం జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న నియంత్రణ చర్యలు, పరీక్షలు, చికిత్స వల్లేనని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమాధికారి వై.రమేష్‌బాబు తెలిపారు. జిల్లాలో 2017 నుంచి 2023 అక్టోబర్ వరకు మొత్తం 6,82,567 మంది ఐసీటీసీ కేంద్రాల్లో ఆప్త సమాలోచన పొంది రక్త పరీక్షలు చేయించుకోగా, వారిలో 2,388 మందికి మాత్రమే హెచ్‌ఐవీ సోకినట్లు ధ్రువ పడిందని తెలిపారు. నగరంలో జిల్లా ఆస్పత్రి ఆవరణలో తన కార్యాలయంలో గురువారంనాడు డిసెంబర్ 1వ తేదీన ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించి ఏర్పాటు చేసిన పత్రికాగోష్టిలో మాట్లాడారు. జిల్లాలో రెండు ఏఆర్‌టీ కేంద్రాలు, ఏడు లింకు ఏఆర్‌టీ కేంద్రాలు కార్యం నిర్వహిస్తున్నాయని, 17,336 హెచ్‌ఐవీ బాధితులకు ప్రీయారిటీ నమోదు చేసి వారిలో ప్రస్తుతం 5,030 మంది చికిత్స కొనసాగించినట్లు, 1988 నుంచి ఇప్పటివరకు 4,218 మంది మాత్రమే ఎయిడ్స్ కారణంగా మరణించారని తెలిపారు. హెచ్‌ఐవీ, ఎయిడ్స్ కారణంగా మరణాల ప్రమాణశాతాన్ని జీరో స్థాయికి తీసుకొచ్చేందుకు జిల్లా ఆరోగ్య శాఖ నిరంతరం శ్రమిస్తోందని, ఇందుకోసం అనేక చర్యలు చేపట్టిందని చెప్పారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణాధికారి డాక్టర్ ఇంద్రాణి మాట్లాడుతూ బళ్లారి జిల్లా హెచ్‌ఐవీ ఎయిడ్స్ నియంత్రణ, నిర్వాహకశాఖ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచినట్లు, 2022లో అత్యుత్తమ డ్యాప్ కు రాష్ట్రస్థాయి ప్రశస్తి లభించిందని తెలిపాం. గర్భిణీ మహిళల నుంచి పిల్లలకు హెచ్‌ఐవీ సోకకుండా ఉండే లా నిరంతరం తాము చికిత్స చేస్తున్నట్లు ఆమె తెలిపారు. బళ్లా రి జిల్లాలో ప్రస్తుతం నగర కేంద్రాల్లో 2,516, గ్రామీణ ప్రాంతాల్లో 587 మంది మహిళా లైంగిక కార్యకర్తలు ఉన్నట్లు, వీరందరికీ పరీక్షలు నిర్వ హించి ఆప్త సమాలోచనలు జరిపి, హెచ్‌ఐవీ సోకకుండా ఔషధాల పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఎప్పటికప్పుడు హెచ్‌ఐవీ గురించి విస్తృతంగా అవగాహన శిబిరాలు, జాగృతి సదస్సులు నిర్వహించి ఎయిడ్స్ వ్యాధి ప్రబలకుండా నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంలో జిల్లా ఆరోగ్యశిక్షణాధికారి ఈశ్వర్‌హెచ్ దాసప్ప, జిల్లా డ్యాప్‌కు సూపర్‌వైజర్ గిరీష్, డీహెచ్‌ఓ ఆప్త సహాయకుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న డీహెచ్‌ఓ వై.రమేష్‌బాబు. చిత్రంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణాధికారి డాక్టర్ ఇంద్రాణి ఉన్నారు.

# వాహనాలపై దాడి పిరికిపంద చర్య

## - బొంబాయి రమేష్‌నాయుడు

యాడికి, నవంబర్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని లాలెప్పకాలనీలో నివాసం వుంటున్న వైసిపి సోషల్ మీడియా కో కన్వీనర్ పఠాన్ ఫరూక్ వాహనాలపై బుధవారం రాత్రి గుర్తుతెలి యని వ్యక్తులు దాడులు చేయడం పిరికిపందచర్యని మండల కన్వీనర్ బొ ంబాయి రమేష్‌నా యుడు పేర్కొన్నారు. గురువారం ఆయన దెబ్బతిన్న వాహనాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలపై దాడి చేసిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. స్పందించిన ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో అనుమానితులైన రామాంజినేయులు అనే వ్యక్తిని అదుపులో తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఫరూక్‌కు మద్దతుగా వుంటామని వైకాపా నాయకులు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసి బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, వార్డు మెంబర్లు గుంత తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, ఎస్‌సి సెల్ కన్వీనర్ పందు శ్రీరాములు, ఉప్పలపాడు బాలగంగయ్య, దూద్‌వలి, వైసిపి నాయకులు, తదితరులు వున్నారు.



పఠాన్ ఫరూక్‌కు మద్దతుగా నిలిచిన వైకాపా నాయకులు

# ఎన్నికల హామీలు నెరవేర్చిన ఘనత సిఎం జగనన్నదే

## - జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి



పోస్టర్ విడుదల చేస్తున్న జెడ్‌పిటిసి, అధికారులు

యల్లనూరు, నవంబర్ 30 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ను నెరవేర్చిన ఏకైక ముఖ్య మంత్రి వైఎస్ జగనన్న అని జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రె డ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని సచివాల యం-2లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి జెడ్‌పిటిసి హాజర య్యారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి మాట్లాడుతూ ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో ఎంతో మార్పు తెచ్చాయన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని విమరి ్శంచారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా పేద ప్రజల జీవితాలు బాగుపడాలన్నా ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనన్నే ముఖ్య మంత్రి కావాలన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పెద్దఓబులమ్మ, పంచాయతీ కార్యదర్శి గీత, వెల్ఫేర్ ఇంతియాజ్, డిజిటల్ అసిస్టెంట్ దాదు, వైకాపా నాయకులు జాఫర్, చాంద్, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్‌ను పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి



వాలంటీర్‌ను పరామర్శిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

పుట్లూరు, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని చెర్లోపల్లి గ్రామ వాలంటీర్ బెడుదూరి రాజేశ్వరిని గురువారం రా ష్ట్ర విద్య సలహాదా రుడు ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించారు. గత కొన్ని రోజు ల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగుళూరులో చికిత ్స పొందుతూ రెండు రోజుల క్రితం డిశ్చార్జ్ అయి ఇంటికి రావడం జరిగింది. విషయ ం తెలుసుకున్న ఆలూరు సాంబశివారెడ్డి, పుట్లూరు ఎంపిపి భూమిరెడ్డి రాఘవరెడ్డిలు రాజేశ్వరి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. వైద్య ఖర్చులకు గాను ఆలూరు సాంబశివారెడ్డి 50 వేల రూపాయలను, భూమిరెడ్డి రాఘవరెడ్డి 20 వేల రూపాయల సాయం అందించారు. అనంతరం కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి సిఎం రిలీఫ్ ఫండ్ కింద పూర్తి సాయం అందేవిధంగా చూస్తామన్నారు. వాలంటీర్ రాజేశ్వరిని అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబసభ్యులకు ధైర్ ్యం చెప్పారు.

# శ్రీబుగ్గరామలింగేశ్వరున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి రమాదేవి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 30 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నా నది తీరాన వెలసిన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామిని గురు వారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దా రెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాద ేవి దర్శించుకున్నారు. శివాల యంలో శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామికి నిర్వహిం చిన బిల్వార్చన కార్యక్రమంలో ఆమె పాల్గొని స్వామివారిని దర్శించుకు న్నారు. అనంతరం ఆలయ అర్చకులు శంకరయ్య శర్మ, గిరిశర్మ, నందు స్వామి, రవి శర్మ, మహేష్‌శర్మలు కేతిరెడ్డి రమాదేవికి స్వామివారి తీర్థప్రసా దాలను అందచేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ పివిఎస్ ఆంజనేయులు, కమిటీ సభ్యులు రమేష్, అంబటి రాఘవేంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

## - కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి లక్ష్యమని యువనా యకులు కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం గన్నెవారిపల్లి కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకా ల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొస్తే అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగు తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



సమస్యలను తెలుసుకుంటున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

# సంపు నిర్మాణం పనులను పరిశీలించిన కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లి కాలనీలోని రూరల్ పోలీసుస్టేషన్ పక్కన వున్న ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న నీటి సంపు నిర్మాణం పనులను గురువారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. గన్నెవారిపల్లికాలనీ ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా వుండేందుకు దాదాపు 2 లక్షల లీటర్ల సామర్థ్యంతో నీటి సంపును నిర్మిస్తున్నారు. సంపు నిర్మాణం పనులను పరిశీలించిన ఆయన పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.



పనులను పరిశీలిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

# తేదేపా నాయకుల ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రుద్రమనాయుడు, నాయకులు

యాడికి, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని వీరన్న పల్లి, లక్షుంపల్లి, కేశవరా యునిపేట, దైవాలవడుగు, తదితర గ్రామాల్లో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, రవికుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహి ంచారు. సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రతి కుటుంబా నికి వివరిస్తూ గ్రామస్తులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మధురాజు, విక్రమ్, హాజిమస్తాన్, రమేష్, దివాకర్‌రెడ్డి, నారాయణ స్వామి, విజయ్, వెంకటేష్, బాలచంద్ర, వెంకటాద్రి, పరిమి శ్రీహరి, మల్లికార్జునరెడ్డి, సాంబ శివారెడ్డి, ఆదినారాయణరెడ్డి, నాగేంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరు గ్రామంలో గురువారం తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు, వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో టిడిపి ప్రజలకు అండదండలుగా వుంటుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అనుచరులు, అభిమానులు, గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న హర్షవర్ధన్‌రెడ్డి



పెద్దమ్మతల్లిని దర్శించుకుంటున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 30 ప్రభాతవార్త

పట్టణంలోని బంకమ డివీధిలో వెలసిన శ్రీపెద్దమ్మ తల్లిని గురువారం యువనా యకులు కేతిరెడ్డి హర్షవ ర్ధన్‌రెడ్డి దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో ఆ యన పాల్గొని అమ్మవారిని దర్శి ంచుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం అర్చ కులు అమ్మవారి తీర్థప్రసాదాలను ఆయ నకు అందచేసి ఆశీర్వదించారు.

# హత్య కేసు ముద్దాయిలు అరెస్ట్

యల్లనూరు, నవంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని మేడికుర్తి గ్రామానికి చెందిన నాగార్జున అనే వ్యక్తిని హత్య చేసిన కేసులో ముద్దాయిలను గురువారం అరెస్ట్ చేసినట్లు సిఐ సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలోని 85 నిట్టూరు - మేడికుర్తి గ్రామాల మధ్య పొలం వద్ద గట్టు విషయంలో మేడికుర్తి గ్రామానికి చెందిన యలగాని నాగార్జునపై నవంబర్ 28న నిట్టూరు గ్రామానికి చెందిన మాచిరెడ్డి పెద్దిరెడ్డి, మాచిరెడ్డి వెంకటరెడ్డి, మాచిరెడ్డి శకుంతల కలిసి గడ్డపార, చెట్ల అడ్డ, కొడవలితో దాడి చేసి కొట్టి చంపారన్నారు. ఈ విషయంపై పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. ఈ కేసులో తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయిలైన పై ముగ్గురిని గిరమ్మబావి సమీపంలోని సాయిబాబా గుడి వద్ద అరెస్ట్ చేసి హత్య చేయడానికి ఉపయోగించిన ఆయుధాలను స్వాధనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

